31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## విద్యార్థులు కళల్లోనూ రాణించాలి

### జిల్లా "కళోత్సవ్" పోటీల్లో కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17:** విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలు, క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ కళా పోటీలను సంగీతం, నృత్యం, కథ, దృశ్య కళలు వంటి 12 కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలను బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా



వివిధ కళలు, ఆటల్లోనూ రాణించాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహించాలని -2లో

## ప్రజల పోరాటంతోనే
# తెలంగాణకు విముక్తి లభించింది

### -రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి సాధించుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన వారిగా మిగిలిపోతామని అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం. అందుకు అందరం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఈ తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం. ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి. ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అండగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తాం. ఈ రోజు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలి" అని ప్రజాపాలన దినోత్సవ వేదిక నుంచి మంత్రి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నామన్నారి. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం. అభివృద్ధిలో -2లో







## జిల్లాను అన్ని రంగాల్లో
# ముందుంచేందుకు కృషి చేయాలి

### బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 17:** ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచె ఎందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరె ట్లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని అన్ని సంస్థానాలు భారత దేశంలో చేరడానికి అంగీకరించినా నిజాం రాజు అంగీకరించక పోవడంతో అప్పటి ప్రధాని నెహ్రూ సూచనల మేరకు, హెూం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేతృత్వంలో జనరల్ చౌదరి ఆపరేషన్ పోలో పేరుతో నిజాం సంస్థానాన్ని చుట్టుముట్టడముతో గత్యంతరం లేక నిజాం లొంగిపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు జూన్ 2, 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజా పాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలసనేదే-2లో

## గోదావరి పుష్కరాలను
# కుంభమేళా తరహాలో నిర్వహించాలి

### -రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి

రామ కిష్టయ్య సంగన భట్ల ...
9440595494

2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను కుంభ మేళా తరహాలో నిర్వహించాలని, అందుకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ప్రత్యేక ఆహ్వానితులుగా, జిల్లా కలెక్టర్ సత్య



ప్రసాద్, దేవాదాయ శాఖ సలహాదా రులు, అదనపు కలెక్టర్ లత, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ట్రస్టు బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య, సంబంధిత అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి ప్రాథమిక సమావేశం లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు మంత్రి వివరించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాల ను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది -2లో

## జిల్లాను అన్ని రంగాల్లో...

**మొదటి పేజీ తరువాయి...**ఈ ప్రభుత్వం లక్ష్యమని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధికల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటి నుండి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ జనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ఇప్పటి వరకు 5 కోట్ల 47 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. తద్వారా 279 కోట్ల 93 లక్షల రూపాయల లబ్ధి పొందారన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 89 వేల 725 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగిందన్నారు. రూ.23 కోట్ల 74 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు వి ద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోంది. తద్వారా మార్చి-2024 నుండి ఆగస్టు- 2025 వరకు జిల్లాలో 2 లక్షల 7 వేల 474 సర్వీసులకు గాను 125 కోట్ల 62 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా వానా కాలం సీజన్ ప్రారంభంలోనే 2 లక్షల 25 వేల 406 మంది రైతులకు 243 కోట్ల 32 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జను చేయడం జరిగిందన్నారు. రూ.2 లక్షల రూపాయల వరకూ రుణమాఫీ పథకంలో భాగంగా జిల్లాలో 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను సూఫీ చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4 విడతలలో కలిపి 80 వేల 515 నుంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలను రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో వివిధ కారణాలతో మరణించిన రైతు కుటుంబాలకు 248 కోట్ల 80 లక్షల రూపాయల బీమా సొమ్మును అందజేసి ఆర్థిక చేయూత కల్పించామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 2024 2025 లో 19 వేల 661 మందికి 46 కోట్ల 21 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందెదమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మన జిల్లాలో ఇంటి స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న 10 వేల 775 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే 7 వేల 245 ఇండ్ల నిర్మాణం ప్రారంభమై వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. గృహ నిర్మాణాన్ని బట్టి దశల వారీగా లబ్దిదారులకు 29 కోట్ల 13 లక్షల రూపాయలు ఇప్పటికే చెల్లించామన్నారు. భూభారతి కార్యక్రమం ద్వారా మన జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుండి భూ సమస్యల ధరఖాస్తులు స్వీకరించామని, ఇప్పటి వరకు 25 నేల 572 మంది రైతుల నుండి ధరఖాస్తులు తీసుకోని భూ భారతి పోర్టల్ ద్వారా శరవేగంగా అర్జీలను పరిష్కరిస్తున్నామన్నారు. గత యాసంగి సీజన్ 2024-25లో 429 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 63 వేల 308 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని 86 వేల 979 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఒక వేయి 75 కోట్ల రూపాయలను వారి ఖాతాలలో నేరుగా జను చేశామన్నారు. 30 వేల 626 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని 940 ముంది రైతుల నుండి కొనుగోలు చేసి 11 కోట్ల రూపాయలతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అమౌంట్ రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల 619 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. 75 వేల 52 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామన్నారు. మొత్తంగా జిల్లాలో 3 లక్షల 45 వేల 710 కుటుంబాలకు గాను ప్రతి నెలా 6 వేల 356 టన్నుల సన్న బియ్యం పంపిణి చె స్తున్నామన్నారు. షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో వసతి గృహాలు నిర్వ వాస్తున్నామన్నారు. వీరికి ఉపకార వేతనాలు అందించడంతో పాటు, విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనే పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని, బీ.సి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ, గురుకుల పాఠశాలలో అక్టోబర్ 2024 నుండి విద్యార్థులకు 200 శాతం డైట్ చార్జీలు, 40 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలలో కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఒక లక్షా 67 వేల 154 జాబ్ కార్డులు జారీ చేయడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 11.12 లక్షల పని దినాలను కల్పించి 32 కోట్ల 19 లక్షలు ఉపాధి కూలీలకు పనులను కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో చేయూత పింఛన్ పథకం ద్వారా 2 లక్షల 21 వేల 847 మంది లబ్ది పొందుతున్నారు. వీరికి ప్రతి నెలా క్రమం తప్పకుండా 48 కోట్ల రూపాయలను చెల్లించడం జరుగుతోందన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా 461 వ్యక్తి గత యూనిట్లకు 10 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీంతో పాటు 53 మహిళా గ్రూపులకు 9 కోట్ల 14 లక్షల రూపాయలను కెటాయించడం జరిగిందని, 330 స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 45 కోట్ల 54 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు బిఎ ఎస్. లత, రాజాగౌడ్ పాల్గొన్నారు.

### ప్రజల పోరాటంతోనే

# తెలంగాణకు విముక్తి లభించింది

**మొదటి పేజీ తరువాయి....** ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నామన్నారు. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం. గొప్ప విజన్‌తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్‌లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నామన్నారు.మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి" నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, మహిళా మార్ట్ లు అందుకు నిదర్శనమన్నారు. హరిత విప్లవం నుండి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుండి రైతు భరోసా వరకు రైతుల కోసం మనం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నామన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. కేవలం ఏడాది కాలంలో లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు రైతుల ప్రయోజనాలపై ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ దేశంలో మరొకటి లేదన్నారు. ప్రజా ప్రభుత్వం తొలి 20 నెలల్లోనే ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశాం. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. భూ పోరాటాల చరిత్రనే తెలంగాణ చరిత్ర. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి కారణంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైంది. అందుకే భూ భారతి చట్టం తెచ్చాం. క్షేత్ర స్థాయిలో ఈ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు ఇటీవలే 5 వేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### గోదావరి పుష్కరాలను

# కుంభమేళా తరహాలో నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని తెలిపారు.పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.2027 జూలై లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని దేవాదాయ కమిషనర్ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు.ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందిచాలని ఆదేశించారు.అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ...జిల్లాలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని కలెక్టర్ వివరించారు.పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో వైద్య ఆరోగ్య శాఖ, పర్యాటక, పోలీసు శాఖ, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.దేవాదాయ కమిషనర్ గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దేవదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆర్డీవో, సంబంధిత అధికారులతో పలు పుష్కర ప్రాంతాలను, కోనేరు, ఆలయ పరిసరాలను, కోటిలింగాల పుష్కర ఘాట్లను, పరిశీలించారు. ధర్మపురిలో పలు ప్రాంతాలను దేవదాయ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ పరిశీలించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ , కలెక్టర్ సత్య ప్రసాద్ ,గౌరవ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, గౌరవ ఆర్డిఓ మధుసూదన్, డి.ఎస్.పి రఘు చందర్, దేవాదాయ శాఖ వైదిక సలహాదారు గోవింద హరి, స్థపతి వల్లినాయగం , దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ , దేవాదాయ శాఖ ఎస్సీ ఓం ప్రకాష్, ఈఇ శ్రీనివాస్ శర్మ, రాజేష్, దేవాలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, మరియు దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ , ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు గోదావరి తీర ప్రధాన ఆలయాలన్ని అభివృద్ధి చేస్తాం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** తెలంగాణ రాష్ట్ర గోదావరి తీర ప్రాంత బాసరసరస్వతిఆలయం మొదలుకొనిభద్రాచలం వరకు ఉన్న ధర్మపురి, కోటిలింగాల, కాళేశ్వరం, మంథని తదితర ప్రధాన ఆలయాలను రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయడానికి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నిరకాల ముందస్తు చర్యలు చేపడుతున్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. బుధవా రం దేవాదాయ కమిషనర్ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లతో కలిసి మంత్రి అడ్లూరి జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంకోటిలింగాల గోదావరి తీరంతోపాటు పుష్కర ఘాట్లను పరిశీలించారు. కోటేశ్వ రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిఎం సూచనల మేరకు గోదావరి తీర ప్రధాన ఆలయాల పర్యవేక్షణలో భాగంగా దేవాదాయ కమిషనర్ శైలజ రామయ్యార్ ధర్మపురి, కోటిలింగాల గోదావరి పుష్కర ఘాట్లు,పరిసరాలను పర్యవేక్షిం చారన్నారు.ధర్మపురితోపాటు, కోటిలింగాల అభివృద్ధికోసం ఈ ప్రాంతఎమ్మెల్యే,మంత్రిగాతనకు బాధ్యతఉందని,ప్రజలుఎలాంటి అపోహలకు గురికావద్దనిమంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నతాది కారులతో సమీక్ష జరిపి అన్నిర కాలఅభివృద్ధిపనులకుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

### విద్యార్థులు

## కళల్లోనూ రాణించాలి

**మొదటి పేజీ తరువాయి..**అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా ఉంటాయని అన్నారు. మరో తరానికి ఇలాంటి ఆచార సాంప్రదాయాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు.

# విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్

**-ఇబ్రహింపట్నం మండల విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (17) :** గ్రామలలో విధ్యుత్ వినియోగదారుల నుండి విధ్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల కోసం విధ్యుత్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం విధ్యుత్‌శాఖ ఇంజనీర్ సతిష్ పెర్కోన్నారు.జగిత్యాల జిల్లా విధ్యుత్‌శాఖ అదికారి సుదర్శనం, మెట్‌పల్లి డిఈ మధుసూదన్ అదేశాల మేరకు గత ముడు రోజులుగా ఇబ్రహిం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మ పుర్,తిమ్మపుర్ తండ,యామపుర్,ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటీ కోండా పుర్,వర్షకోండ,డబ్బ, ఎర్రాపుర్, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాలలో విద్యుత్ వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గ్రామలలో ప్రత్యేక బృందాలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లు,బిల్లులను పరిశీలిస్తూ పాత బకాయిలు వసూలు చేస్తున్నట్లు,బకాయిల వసూళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ పై ఒత్తిడి పెంచుతున్నందున వినియోగదారులు సహకరించాల్సిందిగా ఎఇ కోరారు. విద్యుత్ బకాయిల వసూళ్ల బృందంలో డివిజన్ సిబ్బంది మహేష్,లైన్ ఇన్స్ స్పెక్టర్ కుక్కట్ల గంగాధర్ ,నల్లల ఫ్రాంక్లిన్,లైన్ మెన్ గట్ల శ్రీధర్, కోలిపాక రాజు,తంగళ్ళ పెల్లి శ్యామ్ ,ఎఎల్ ఎం లు ఎస్కిల మహేష్, చింతకింది రవి,పిట్టల శ్రీధర్ ,తోపారపు రాము సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాల ఆవిష్కరణ,స్వచ్ఛహిత సేవా కార్యక్రమాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యామాపూర్,పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపుర్, మూలరాంపూర్, ఎర్దండి,కోమటి కొండాపూర్, వర్షకొండ ,డబ్బా,అమ్మకపెట్,ఎర్రపూర్, ఇబ్రహీంపట్నం,కేశాపూర్,కోజన్ కొత్తూరు గ్రామాలలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించారు.ఇబ్రహీంపట్నం తాహసిల్ కార్యాలయ లో తాహసిల్దార్ వరప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి నారయణ,ఎంపీడీఓ మహమ్మద్ సలిం, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యలయంలో చైర్మన్ బోరిగాం రాజు ,విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సతీష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనిల్,మండల విద్యాధికారి కార్యాల యంలో ఎంఈఓ బండారి మధు, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, వర్షకోండ, వేములకుర్తి, గోధూర్ రైతు వేదికలలో ఏఈఓలు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వచ్ఛహిత సేవా కార్యక్రమాల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయాగ్రామల నాయకులు, పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**-జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 17 :** పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రణాళికాయుతంగా వెళ్తున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దామని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ అన్నారు.కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ పోషణ్ భీ పడాయి భీ పై కథలాపూర్, కోరుట్ల పట్టణ,కోరుట్ల మండలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజులశిక్షణ నిర్వహిం చారు.మూడవ రోజైన బుధవారం ముగింపులోకార్యక్రమంలో ముఖ్యఅతిగా పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పోషకాహార లోపం లేని భారతదేశం నిర్మాణమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2018లో ప్రారంభించారని పోషకాహారం,పిల్లల అభివృద్ధి ఫలితాలలో మెరుగుదలను వేగవంతం చేయడం ఈ పథకాన్ని లక్ష్యం అని తెలిపారు.అంగన్‌వాడీ పోషణ్ 2.0గా మార్చారని,6 నెలల నుండి 6 సంవత్స రాల పిల్లలు,గర్భిణీలు,పాలిచ్చే తల్లులు,



కౌమారదశలో ఉన్న బాలికలకు పోషకాహారాన్ని అందిస్తుందన్నారు. పిల్లలు, తల్లుల పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తాయి - ప్రీ-స్కూల్, విద్య, పోషకాహార లోపం లేని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి పునరంకితమై పని చేయాలని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సీడీపీఓ కాసుపాక మణెమ్మ, సూపర్ వైజర్లు అలవాల భారతి, టీ. శోభారాణి, కథలాపూర్, కోరుట్ల పట్టణ, మండలాల చెందిన అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా “ప్రజా పాలన దినోత్సవం”



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 17 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం రోజున ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఎగురవేశారు.సర్దార్ వల్లభాయ్ పటేల్,1948 సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన చేసిన సైనిక చర్య వల్ల హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యిందని గుర్తు చేస్తూ, తెలంగాణ విమోచన సందర్భంగా అమరులైన వీరులకు కళా శాల సిబ్బంది సంతాపం ప్రకటించారు. ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్,కామర్స్ హెచ్ఓడి మనోజ్‌కుమార్‌లతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా “భారత్ మాతా కీ జై బీ తెలంగాణ అమర వీరులకు జోహార్ - జోహార్‌బీ తెలంగాణ జిందాబాద్ “ అంటూ నినాదాలు చేశారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు



**చురకల విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఇబ్రహింపట్నం,అమ్మకపెట్ కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటం ఏర్పాటుచేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి వేడుకలను నిర్వహించారు. అనతరం తిర్ద ప్రసాధ వితరణ జరిగింది.ఈకార్యక్రమంలో మాలేపు రమేష్, గాందరి శ్రీకాంత్, మాలేపు శంకర్, మాలేపు లక్ష్మణ్,నునే సంతోష్,కోటగిరి వెంకటస్వామి,కోటగిరి అశోక్, నాంపల్లి వెంకటాద్రి,కోటగిరి రమేష్,మాలేపు శ్రీనివాస్,కోటగిరి స్వామి, బెజరపు శ్రీనివాస్,నునే సంతోష్,బెజరపు శ్రీకాంత్,నాంపల్లి గణేష్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి తదితర గ్రామాలలో బుధవారం భారతదేశ భావి భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు పాఠశాలలు,గ్రామ పంచాయతీ కుడలలో విద్యార్థులకు,గ్రామస్తులకు భారతీయ జనతా పార్టీ నాయకులు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, బిజెపి నాయకులు గుజ్జెగంగాధర్, ఆరె రమేష్ చంధ్ర రెడ్డి ,కోటగిరి వెంకటస్వామి, కోటగిరి వెంకటస్వామి,సున్నం దశరథం,ఎడిపెళ్ళి మురళి, అరె రమేష్,ఎడిపెళ్ళి గంగారెడ్డి, రాపర్తి దేవేంధర్,జోగ దిక్షిత్,అరె మల్లయ్య, కోటగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ పై చర్యలు తీసుకోవాలి

**-దొగ్గలి శ్రీధర్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, సెప్టెంబర్, 17 :** ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నడపడం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదు రెండు రోజుల క్రితం కరీంనగర్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా కోటా జూనియర్ కళాశాల ఎస్సార్ జూనియర్ కళాశాలలో వంట రూములలో శు భ్రత లేకపోవడం కాలం చెల్లిన వస్తువులు వాడడం లాంటివి అధికారులకు దొరికినాయి, ఇలా ఈ రెండు కళాశాల కాకుండా కరీంనగర్లో అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలను తనిఖీలు చేయాలని వీటన్నింటికీ ప్రభుత్వం అనుమతి ఉందా లేదని అధికారులు తనిఖీచేయాలి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వీటిని అన్నింటిని పట్టించుకోకుండా కళాశాలల ను తనిఖీ చేయడం లేదు జూనియర్ కళాశాలలు తమ ఇష్టానుసారంగా హాస్టల్లో ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఇబ్బంది కలగజేస్తున్న పట్టించుకునే వారెవరు లేరు కరీంనగర్ లోని జూనియర్ కళాశాలలో చాలా మటుకు అనుమతులు లేకుండానే హాస్టల్ నడుపుతున్నారు వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అన్ని కళాశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా అలాగే అనుమతి లేని హాస్టల్లో మూసివేసి బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# బోధనోపకరణాల్లో ప్రతిభ చాటిన ఉపాధ్యాయులకు సన్మానం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా,మండల స్థాయి బోధనోపాకరణాల మేళాలో ప్రతిభకనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయురాలు మునీంద్ర అంతరిక్షం గురించి వర్కింగ్



నమూనాను రూపొందించి జిల్లా స్థాయి లో ప్రధాన ఆకర్షణగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది, సిహెచ్ వనిత సీడ్స్ జెర్మినేషన్, మైక్రో గ్రీన్ వామన వృక్షాల తయారీ గురించి వర్కింగ్ మోడల్ ఉపకరణాలు ప్రదర్శిం చి జిల్లా స్థాయికి ఎంపికైంది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న అభినందించి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సత్యవతి, గ్రామ పంచాయతీ సెక్రటరీ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు,భవాని,శిరీష,జమున, జైసింగ్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్,ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ మండలాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో మధుసూదన్, అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ స్పందనలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## జిపివోలకు స్థానిక నియోజకవర్గంలోనే పోస్టింగ్ ఇవ్వాలి

**-సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 17 :** నూతనంగా ఎంపికైన గ్రామ పాలానాధికారులకు స్థానిక నియోజకవర్గంలోనే పోస్టింగ్ ఇవ్వాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవలే ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామ పాలానాధికారులకు స్వంత నియోజకవర్గాల్లో కాకుండా ఇతర నియోజకవర్గాల్లో పోస్టింగులు ఇచ్చినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. గ్రామ పాలానాధికారుల వేతనాలు తక్కువగా ఉన్నందున వారు ఇతర నియోజకవర్గాలకు వెళ్లి విధులు నిర్వర్తించడం ఇబ్బందిగా మారుతుందని, వారికి నియోజకవర్గంలోని స్వంత మండలాన్ని మినహాయించి ఇతర మండలాల్లో పోస్టింగులు ఇస్తే వారు స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించడానికి వీలుగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

## కోటిలింగాల్లో పుష్కర ఘాట్ల పరిశీలన



**చురకలు విలేకరి,వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** వెల్లటూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వరస్వామి వారిని బుధవారం రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలసి కోటిలింగాలలోని పుష్కరఘాట్లను ఆమె పరిశీలించి అధికార యంత్రాగానికి పలు సూచనలు చేశారు. అంతకుముందు కోటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ కు ఆలయ అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందించి శేషవస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు ముగింపు

**చురకలు విలేకరి,గొల్లపల్లి, సెప్టెంబర్ 17 :** గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా శ్రీ విశ్వకర్మ పంచాహ్నిర యజ్ఞ మహోత్సవాలు జరిగాయి. చివరి రోజు బుధవారం సంజ్ఞ సహిత ఆదిత్య స్వరూప విశ్వజ్ఞ బ్రహ్మ పూజ మంటప పూజలు పరిపూర్ణం. పూర్ణాహుతి విశ్వకర్మ పతాక ఆవిష్కరణ, మూర్తి విగ్రహ ఉద్వాసన జరిగాయి, అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టీవీ సత్యం, జిల్లా కార్యవర్గ కమిటీ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కేషన్, గొల్లపల్లి పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలుకల రాజ గణేష్, కార్యదర్శి దేవరకొండ కరుణాకర్, కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు తీప్పర్తి రాజ్కుమార్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ను కలిసిన టీఎన్జీవోలు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం తరఫున ముఖ్య అతిథిగా జాతీయ సతారవిష్కరణకు విచ్చేసిన తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ను టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ జిల్లాలోని ఉద్యోగులందరికీ ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్, టీఎన్జీవో నాయకులు రవిచంద్ర, రవిందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, అశోక్ కుమార్, మమత, శైలజ, శ్రావణి, రాజశ్రీ, విజయలక్ష్మి, నాగరాజు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ముజాహిద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 17 :** కోరుట్ల పట్టణంలోని కేపీఎస్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎన్. తేజస్వి 25వ గర్ల్స్ సబ్ జూనియర్ జాతీయ ఛాంపియన్ షిప్కు తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ జాతీయ స్థాయి పోటీలు 2025 సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని బుల్తానా జిల్లాలో జరగనున్నాయి. తేజస్వి ఎంపిక పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది. బుధవారం మహారాష్ట్రకు బయలు దేరిన తేజస్వినిని కేపీఎస్ పాఠశాల కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, ఉపాధ్యాయులు, పి.ఇ.టి. టీచర్లు, విద్యార్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే పోటీల్లో తెలంగాణ జట్టు విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## పోషణ,ఆరోగ్య ప్రయోజనాల పై అవగాహన




**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,సెప్టెంబర్ 17 :** పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమం 17-9-2025 నుండి 16-10-2025 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో అబ్ధిదారుల సమక్షంలో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్య క్రమం ద్వారా పిల్లలలో,మహిళలో పోషణ మరియు ఆరోగ్య ప్రయోజనాలు, తెల్పడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి,సిడిపిఓ మణెమ్మ,సూపర్ వైజర్లు షమీం సుల్తానా ,ప్రతిభ, రెండు మండలాల అంగన్వాడి టీచర్లు,డిపిఏ ప్రశాంత్ డి ఈ ఓ మానస పాల్గొన్నారు.

## జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసిన కమిషనర్ టీ. మోహన్



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,సెప్టెంబర్ 17 :** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసిన కమిషనర్ టీ. మోహన్.అనంతరం " స్వచ్ఛతా హి సేవ - 2025 లో భాగంగా ఆఫీస్ సిబ్బంది చే ర్యాలీ నిర్వహించి "స్వచ్ఛ ప్రతిజ్ఞ" చేపించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, డి వై. ఈ ఈ నాగేశ్వర్ రావు, టిటిసి అశోక్ , జే ఏ ఓ రమేష్, ఐ సి శానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ టిఎంసి శివ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎస్పిఏ కార్యక్రమం ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం అంబారిపేట పి ఎచ్ సి లో బుధవారం స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అబియాన్ కార్యక్రమాన్ని ఏఎంసి ఛైర్పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్యాంపులో ఈ ఎన్ టి స్పెషలిస్ట్ వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు అందించడంతో పాటు 14 రకాల హెల్త్ ఇండికేటర్ల మీద స్క్రీనింగ్ చేసినట్లు,ఇందులో 85 మంది మహిళలకి సర్వీస్ అందించడం జరిగిందని డాక్టర్ లవకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా, శ్రావణ్,డా, షమీనా, డా, అంజన,డా,విజయ్, సూపర్ వైజర్ మనోరమ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,స్టాఫ్ నర్సులుసరోజన, విజయ, సుమలత, ఫార్మసిస్ట్ నజియా, శేఖర్, ఆషా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసిలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం సెప్టెంబ ర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఏఎంసి చైర్మన్ గుండాటి గోపికా జితేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతి,పాలకవర్గ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన సి పి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని )సెప్టెంబర్ 17 :** ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.



అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ గారు ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్లాబ్ లేవల్‌కు వచ్చిన ఇందిరమ్మ ఇల్లు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 24 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి.ఇందులో 10 ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ లేవల్‌కు వచ్చినట్లు లక్ష రూపాయల చొప్పున రెండు పర్యాయాలు వారికి బిల్లులు కూడా వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నెమలికొండ సత్యనారాయణ తెలిపారు.మరో 8 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ దశలో ఉన్నట్లు



వారికి లక్షరూపాయల చొప్పున మొదటి బిల్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆరుగురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడంలేదని వారి పేర్లు క్యాన్సల్ చేస్తూ మరో ఆరుగురి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లు అధికారులకు పంపినట్లు వారి పేరిట మంజూరి రాగానే ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించడం జరుగు తుందన్నారు.తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని లత ప్రశాంత్ ముదిరాజ్‌లు బుధవారం ఇందిరమ్మ ఇంటికి స్లాబ్ నిర్మాణం చేపట్టగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నెమలికొండ సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాస్, నెమలికొండ సత్తయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలకాని మల్లేశం జజ్జరి దేవేందర్ తదితరులు సందర్శించారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రెపరెపలాడిన జాతీయ జెండాలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** సెప్టెంబర్ 17ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలో మండల కార్యాలయాల గ్రామపంచాయతీల వివిధ పార్టీల కార్యాలయాల ఎదుట అధికారులు నాయకులు బుధవారం ఘనంగా జాతీయ జెండాలను ఎగుర వేశారు.తహసీల్దార్ కార్యాలయం పైన తహసిల్దార్ సుజాత,ఎంపీడీవో కార్యాల యం పైన ఎంపీడీవో సత్తయ్య, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రాహుల్ రెడ్డి,ఎక్సైజ్ సర్కిల్ కార్యాల యం ఎదుట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేందర్,దండు శ్రీనివాస్ లు,సింగిల్ విండో కార్యాలయం ఎదుట సింగిల్ విండో ప్రెసిడెంట్ గుండారపు కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదుట డాక్టర్ రఘు, ఐకెపి సెంటర్ ఎదుట గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు చిన్న మేని మౌనిక, మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట మండల విద్యాధికారి కృష్ణ హరి కార్యాలయం ఎదుట సెస్ డైరెక్టర్ కృష్ణ హరి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఎదుట కరస్పాండెంట్ ఎండి లతీఫ్,



శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ ఎదుట ప్రిన్సిపల్ రాజిరెడ్డిలు జాతీయ జెండాలను ఎగరవేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సై మోతిరాం ఏఎస్ఐ పాషా బాయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిల్ల లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి నంది కిషన్ రెడ్డి, ఎడ్ల రాజకుమార్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 17 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపించేశారు.దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా పక్షోత్సవాలు" కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు, పుప్పాల రఘు, ఆదిరెడ్డి, దాసారపు ప్రభాకర్,ఉడుత కుమార్,కొమురయ్య, స్వామి, మోటం శ్రీనివాస్, అమృత ప్రభాకర్,దామోదర్ సత్యనారాయణ, కార్యకర్తలకు,పాల్గొన్నారు.

## చురుకుగా కొనసాగుతున్న దుర్గామాత మండపం పనులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,సెప్టెంబర్ 17 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రతి ఏటా ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పనున్న దుర్గామాత మండపం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ మండపాన్ని ప్రత్యేకంగా రూపొందించడం జరుగుతుంది. మండప తయారీకి కరీం నగరం నుండి దాని యొక్క అలంకరణ బట్టలు పరదాలు మరియు వేసే కర్రలు అక్కడి నుండి తీసుకువచ్చి అక్కడి కూలీలచే దాని పూర్తి స్థాయిలో అలంకరిస్తారు. తొమ్మిది రోజులపాటు పూజల అనంతరం నిమజ్జనం రోజున పెద్ద ఎత్తున ఏర్పాట్లు వివిధ రకాల నృత్యాలు వేషధారణలతో నిమజ్జనం చేయనున్నారు. ఈనెల 22న ప్రారంభమై అక్టోబర్ 2 తారీఖున నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేశారు. ఆయా ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగేపల్లి సతీష్, మేడగొని విజయ్, మెరుగు కుమార్, జంగేపల్లి చిన్న శ్రీనివాస్, జంగిపల్లి రవి, జంగిపల్లి పెద్ద రవి, కొండ సురేష్, నడిగే శంకర్, ఇనగంటి రోహిత్ రాములు పరిశీలించారు.

## పాఠశాలలో బుక్స్ పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి స్రవంతి ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్ అదేవిధంగా గేమ్ ఆడుకోవడానికి క్యారం బోర్డును ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవయ్య,చందు,శ్రీకాంత్, లహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ

**-జిల్లాస్థాయి శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గణితము భౌతిక శాస్త్రము బోధించే ఉపాధ్యాయులకు డిజిటల్ లిట్రసి జిల్లాస్థాయిలో మూడు రోజుల శిక్షణ తరగతులను ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి వినోద్ బుధవారం ప్రారంభించారు.అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి వినోద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శైలజ, ఎంఈఓ కృష్ణ హరి ఎల్లారెడ్డిపేట హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం మనోహర చార్యులు, రిసోర్స్ పర్సన్స్ దబ్బెడ హనుమాన్లు శ్రీనివాస్,జిల్లాలోని 44 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

# బతుకమ్మ షూటింగ్ పోస్టర్లను ఆవిష్కరించిన తహసిల్దార్,ఎంపీడీవో

**-ఈ నెల 20న ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పాట చిత్రీకరణ**

**-అందరూ ఆహ్వానితులే కొరియోగ్రాఫర్ ఉమేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** తెలంగాణ ఆడపడు చులకు పవిత్రమైన సద్దుల బతుకమ్మ పండుగా సందర్భంగా భువన్ ఆర్ట్స్ అకాడమీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా బతుకమ్మ షూటింగ్ పోస్టర్లను ఎల్లారెడ్డిపేట తహాసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొని డైరెక్టర్ కొరియో గ్రాఫర్ ఉమేష్ లు కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ భువన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ కొరియోగ్రాఫర్ రాజన్నపేట గ్రామానికి చెందిన పొందుర్తి ఉమేష్ బతుకమ్మల పాటల వీడియో చిత్రీకరణ కు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రోత్సహించి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. తెలంగాణ ఆడపడుచుల సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈనెల 20వ తేదీన ఎల్లారెడ్డిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బతుకమ్మల చిత్రీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని ఈ చిత్రీకరణలో ఉన్నత పాఠశాల ఇంటర్ హైస్కూల్ విద్యార్థి నిలు మహిళలు మహిళా గ్రూపు సిఏలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అయినా పిలుపునిచ్చారు. కొరియోగ్రాఫర్ ఉమేష్‌కు సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజును ఆయన అభినందిం చారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ హరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మనోహర్ చారి,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ప్రభుత్వ ఉపాధ్యాయులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, కొత్తపెల్లి దేవయ్య,రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, మందాటి రాము, నరసయ్య, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు దాసరి పూర్ణిమ గణేష్, ఐకెపి సిఏలు గుండం మానస అంతెర్పుల శోభ రాణి నేవూరి స్వప్న, మాదాటి రేణుక, గుండం మంజుల వివో అధ్యక్షురాలు ఎడ్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి-3 & ఎపిఎ ఏరియాల్లో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 17 :** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బుధవారం కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటించింది. పర్యటన లో భాగంగా కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్, కమిటీ కన్వీనర్ ఎ.మనోహర్,ఉపరి తల గనుల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, ఐ అండ్ పి ఎం విభాగం జనరల్ మేనేజర్ శ్రీహరి, ఐఈ విభాగం ఎజిఎం సి.హెచ్. వెంకయ్యలతో పాటు ఇతర కమిటీ సభ్యులు జీఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఏరియా లోని వివిధ గనుల, విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓ.బి (మట్టి వెలికితీత) మొదలగు అంశాల పై చర్చించారు. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా భూగర్భ, ఉపరితల గనులకు కావలసిన



యంత్రాలు,యంత్ర సామాగ్రి, పనిముట్లు,సదుపాయాలు అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, భద్రత తో ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.విజయశేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, కె.జనార్ధన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 17 :** భారతీయ జనతా నేతలు ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకుముందు స్థానిక తులసిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరం నిర్వహించి 76యూనిట్ల రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టా రని ప్రశంసించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారని,దేశ రక్షణ విషయంలో ధైర్యాన్ని చూపు, ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నారాయణ రెడ్డి, డా.శ్రీకాంత్ రెడ్డి, హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, రాముల కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, కార్యవర్గ సభ్యులు కార్యక్రమ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్,కార్యక్రమ మండల కన్వీనర్ ముప్పు మహేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టిరాజు,మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి,నల్ల సుమన్,పారిపెల్లి కొండాల్‌రెడ్డి,నరాల రాజశేఖర్,తిప్పబత్తిని రాజు,యాళ్ల సంజీవరెడ్డి,సబ్బని రమేష్,యాంసాని శశిధర్,అంకతి వాసు,నరేడ్ల చైతన్య రెడ్డి,జిల్లా పదాధికారులు, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**-జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 17 :** నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ లో ఇంతకాలానికి ఇప్పుడు అసలు సిసలైన ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరిం చుకొని కరీంనగర్ జిల్లా ప్రజలకు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులికృష్ణ,పార్టీ నాయ కులు బండి మల్లేశం,అలువాల కుమార్,పెంట వినోద్‌కుమార్,వేల్పుల మధు,కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బి.రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ పేరిట ప్రజలను దోపిడీ చేస్తున్న అశ్విని హాస్పిటల్

**-జిల్లా రాష్ట్ర వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ అశ్విని హాస్పిటల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్వినిహాస్పిటల్ యజమాన్యం ఎల్లారెడ్డిపేట పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని జ్వరాల పేరిట చికిత్స కోసం వెళితే అశ్విని హాస్పిటల్ యజమాన్యం డెంగ్యూ వ్యాధి పేరుట లక్షల రూపాయలు బిల్లులు వేసి ప్రజలను దోపిడి చేస్తున్నారని, టెస్టులు పేరిట రక్త కణాల తగ్గుదల పేరిట విచ్చలవిడిగా టెస్టులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నిత్య దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అశ్విని హాస్పిటల్‌పై జిల్లా,రాష్ట్ర వైద్య అధికారులు,కలెక్టర్ పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసు కోవాలని బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**-ఎపిఎ జిఎం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 17 :** ఈ నెల 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల లోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో విధులు నిర్వహిస్తు 2025 సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు మాసం వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని, ఉదయం 8 గంటలకు సంబధిత అధికారులకు రిపోర్ట్ చేయాలని, ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

# బాక్సింగ్‌లో సత్తా చాటిన విద్యార్థినులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 17 :** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న విద్యార్థినులు బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటి కమాన్ పూర్ పాఠశాలకు వన్నెతెచ్చారని ఎం ఈ ఓ ఇల్లందుల విజయ్ కుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో బుధవారం జరిగిన అమ్మాయిల బాక్సింగ్ పోటీలలో కమాన్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిబిందు ఎనిమిదో తరగతి గోల్డ్ మెడల్ సాధించారు డి అక్షయ పదో తరగతి సిల్వర్ మెడల్ సాధించారు పి శశిరేఖ 9వ తరగతి సిల్వర్ మెడల్ సాధించి పాఠశాల పేరును నిలిపారు. ఈ పథకాలు సాధించడంలో కీలకపాత్ర వహించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి రేణుక ను మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ అభినందించారు. అలాగే విద్యార్థినులను విజయకుమార్ అభినందిస్తూ రానున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి కమాన్ పూర్ పాఠశాల పేరును నలదిక్కుల వ్యాపించేలా చేయాలని అన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీలదే కీలక పాత్ర



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 17 :** ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంలో అంగన్ వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమైనదని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్సవం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలను శారీరకంగా,మానసికంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు.అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసిన వారవుతారని ఆయన పేర్కొన్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ప్రజల్లో కొంత అపనమ్మకం ఉందని,వారిలో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందని, ప్రైవేటు పాఠశాలలు ధీటుగా పని చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల నుంచి ఆదరణ పొందడం కోసం ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు పోవాల్సిన అవసరం లేదని,అంగన్వాడీ టీచర్ల పనితీరే మనకు ప్రచార అస్త్రాలు కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల్లో చేరిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, పోషక విలువలతో కూడిన బలవర్ధక ఆహారాన్నిఅందించాలని,కోడి గుడ్లతో పాటు కూరగాయలు,ఆకుకూరలు విరివిగా ఇవ్వాలన్నారు. చిన్నప్పటి నుంచి పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. పోషణ మాసాన్ని ఒక నెలకే పరిమితం చేయకుండా సంవత్సరం పొడుగునా కొనసాగించాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించడమే కాకుండా చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి,మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి,ఇంచార్జీ సీడీపీవో శ్రీలత,తిమ్మాపూర్ మండల తహశీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారావు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో
### ప్రజా పాలన దినోత్సవం




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 17:** హుజురాబాద్ మునిసిపాలిటీ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం బుధవారం జరిగింది. కార్యాలయ ఆవరణలో కమిషనర్ కె సమ్మయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమములో భాగంగా పారిశుద్యంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ నుండి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వరకు కార్యాలయ, నీటి సరఫరా, పారిశుద్ధ్య సిబ్బంది ర్యాలీగా వెళ్లి హుజురాబాద్ ను చెత్త రహిత పట్టణముగా స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చిదిద్దేందుకు ప్రతిజ్ఞ చేశారు. జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రత పై ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కెంసారపు సమ్మయ్య, మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి మునిసిపల్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, జూనియర్ సహాయకులు టి. రాజయ్య, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనుకులగిద్దలో..
# తల్లిని పట్టించుకోని కుమారులు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 15:** హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో కన్న తల్లిని పట్టించుకోని కుమారుల విషయంలో అధికారులు బుధవారం విచారణ చేశారు. గ్రామానికి చెందిన వృద్ధురాలైన ములుగు రాజమ్మకు ముగ్గురు కుమారులు ఉండగా తనను పోషించడం లేదని పట్టించుకోవడంలేదని, పోషించడం లేదని గతంలో ఆమె హుజురాబాద్ ఆర్డిఓ కు ఫిర్యాదు చేసింది. అప్పట్లో ఈ విషయమై విచారణ చేసిన ఆర్డీవో.. తల్లి పోషణ కోసం ముగ్గురు కుమారులను ఒక్కొక్కరిని నెలకు రూ.మూడు వేలు ఇవ్వాలని ఆదేశించారు. కాగా తాజాగా జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని పరిశీలించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి బుధవారం గ్రామానికి వెళ్లి విచారణ చేయగా.. తన కుమారులు తనను పట్టించుకోవడం లేదని, పోషించడం లేదని రాజమ్మ తెలిపింది. దీంతో ముగ్గురు కుమారులకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిని పోషించాలని ఆదేశించారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లి పోషణ బాధ్యతను తీసుకుంటామని, కనీస సౌకర్యాలను సమకూర్చుతామని అధికారులకు ఆమె కుమారులు హామీ ఇచ్చారు. ఈ విచారణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, డివిసి కౌన్సిలర్ పద్మావతి, ఎఫ్ ఆర్ ఓ రఫీ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ మల్లయ్య, మర్రి శ్రీనివాస్, పులి కళ్యాణి, హోమ్ గార్డ్ ప్రశాంత్, జిపిఓ పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీని కలిసిన బీజేవైఎం జాతీయ కోర్డినేటర్ అనూష్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 17 :** నవభారత నిర్మాత, వికసిత భారత స్వప్నికుడు, ఓటమి ఎరుగని దిగ్విజేత, జనం మెచ్చిన జననేత భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని బీజేవైఎం జాతీయ కోర్డినేటర్ అనూష్ యాదవ్ బుధవారం స్వయంగా కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేవైఎం జాతీయ కోఆర్డినేటర్ అనూష్ యాదవ్ మాట్లాడుతూ ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, మరుగుదొడ్లు, డిజిటల్ ఇండియా, యుపిఐ, జనధన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, హర్ ఘర్ జల్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి అనేక పథకాలతో కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన స్ఫూర్తివంతమైన నాయకత్వం కేవలం భారతదేశాన్ని అన్ని రంగాల్లో నూతన శిఖరాల వైపు నడిపించడమే కాకుండా... భవిష్యత్ తరాలకు మార్గదర్శక దీప్తిలా నిలుస్తోందన్నారు మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని... భారతదేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే శక్తిని వేములవాడ రాజన్న మీకు కల్పించాలని మనస్ఫూర్తిగా అనూష్ యాదవ్ ప్రార్థించినట్లు తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 17 :** మై భారత్, యువతరం యూత్ అసోసియేషన్ సదాశివ పల్లి ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద పీజీ కళాశాలలో (వికాస్ దివాస్) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి ఎ. సర్వజిత్, ద్వితీయ బహుమతి బి. సాత్విక,తృతీయ బహుమతి సాయి తన్మయి. గెలుపొందారు. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి ప్రసంజిత్, తృతీయ బహుమతి ఎస్. దుర్గ భవాని, గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, యువతరం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బుసరాకేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనపురి సాగర్ లతోపాటు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి,మల్యాల,సెప్టెంబర్ 17 :** మల్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని అర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్ వరకు సింగల్ రోడ్డు 35 కిలోమీటర్లు ఉందని, దీనిని డబుల్ రోడ్డుగా విస్తరించడానికి 50 కోట్ల రూపాయలు మంజూరు చె యడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, వెలుగు లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, తొట్ల చంద్రశేఖర్ మ్యుర లక్ష్మణ్,ఆగంతపు వంశీధర్,వీరబత్తిని ప్రసాద్,దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్, ముత్యాల నరసింహా రెడ్డి, నాగులపేట సంజీవ్, మిలిటరీ శ్రీనివాస్, రటుకూరి తిరుపతి, పొన్నం మల్లేశం, చెట్టుపల్లి నరేష్, జంగిలి హనుమంతు, తీసి రెడ్డి కిషన్ రెడ్డి, గుర్రం వెంకన్న షేక్ హుస్సేన్, నక్క అనిల్, బండి రవి, బాలే శ్రీనివాస్, సల్లపు మల్లేశం, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదినం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రంలో బుధవారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం మండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ అధ్యక్షులు గోపతి జనార్ధన్, పార్టీశ్రేణులతో కలిసి కేకు కత్తిరించి మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 మోడీ జన్మదినం పురష్కరించుకొని అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు పార్టీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాకసాగర్,జక్కులమహేష్,శివన్న, శ్యాంసుందర్, తిరుపతి, అశోక్, జిత్తు,కిరణ్, సతీష్, రాజేందర్, చక్రపాణి, రవి, సుధాకర్, ఈశ్వర్, మొగిలి, కొమురయ్య, రమేష్, తదితరు లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ గర్ల్స్ హైస్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్



చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17: విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే వివిధ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని మన వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించి విజేతలుగా నిలపాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ హైస్కూల్లో వేడుకగా నిర్వహించినటువంటి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలని ప్రారంభించారు. పోటీల ప్రారంభానికి ముందు వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని మరియు వాటిలోని విషయాలను సాధన చేసి పట్టు సాధించి వివిధ స్థాయిలలో పోటీలకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటి గెలవాలని వారు మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండి నిపుణులు అయినా వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ విజేతలుగా నిలపడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. క్రీడలు యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల లో ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తూ వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ప్రణాళికలో భాగంగా నేడు విద్యార్థులకు ఫుట్బాల్, వాలీబాల్, త్రోబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టెన్నికాయింట్, ఖో-ఖో తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక వేడుకలలో అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారంనాడు ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమిషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి భీం రావు , ఎసిపి శ్రీనివాస్ రావు , శ్రీనివాస్ జి , వెంకటస్వామి , విజయ కుమార్ , వేణుగోపాల్ , యాదగిరిస్వామి , కమీషనరేట్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ మోస్ట్ పాపులర్ లీడర్ ప్రధాని మోదీ



చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17: భారత ప్రధాని నరేంద్ర మోది వరల్డ్ లోనే మోస్ట్ పాపులర్ లీడర్ స్థాయి లో ఉన్నారని , ప్రపంచ దేశాలు మొత్తం ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ప్రారంభించి మాట్లాడారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోదీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు. ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని , ఇప్పటివరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని , నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత , సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు



చురకలు ప్రతినిధి కరీంనగర్.. : కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పేర్కొన్నారు. పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాదు లోని గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ను వెలిచాల రాజేందర్రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం



చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17: భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో దున్నేవానికి భూమి కావాలని, తెలంగాణ సాయుధ రైతాంగ విరోచిత పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ అని ఈ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు పులుముతూ హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తుందని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు.మంగళవారం రోజున సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బస్టాండ్ నుండి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వరకు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కాగడాల ప్రదర్శన నిర్వహించి,అనభేరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తెలంగాణ ప్రాంతం యావత్ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి కేంద్ర బిందువుగా నిలబడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం రజాకారులకు, దొరలకు, దేశ్ముకులకు జాగీర్దారులకు వ్యతిరేకంగా తెలంగాణ మట్టి మనుషులు సాయుధమై సాగించిన పోరాటమని కొంతమంది మతోన్మాద సంఘపరివారశక్తులు ఈ పోరాటంతో సంబంధం లేని వారు ఈ పోరాటం జరుగుతున్న కాలంలో సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసి జాగిర్దారులకు తొత్తులుగా నిలబడిన వారు నేడు ఆ పోరాటాన్ని అది హిందూలు ముస్లింలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంగా చిత్రీకరణ చేస్తూ ఓట్ల ద్వారా తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దాదాపుగా 4,000 మంది వీరులు అమరులై రజాకారులను నిజాం సైన్యాలకు వ్యతిరేకంగా పోరాడితే చేవ చచ్చిన నిజాం తో యూనియన్ ప్రభుత్వాలు మిలాఖత్తై పోలీస్ యాక్షన్ నిర్వహించారని 1948 సెప్టెంబర్ 13న యూనియన్ సైన్యం తెలంగాణలోకి అడుగుపెడితే 60 వేల సైన్యం కలిగిన నిజాం ప్రభువు 1948: సెప్టెంబర్ 17 న నాలుగు రోజుల్లోనే నెహ్రూ ప్రభుత్వానికి తలవొగ్గినట్టుగా నాటకమాడి ప్రజల చేతికి వచ్చిన భూములను లాక్కోవడం కోసం నెహ్రూ సైన్యంతో కలిసి కమ్యూనిస్టులను కమ్యూనిస్టు నాయకులను సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరులను దాదాపుగా 4500 మందిని పొట్టన పెట్టుకున్నారని అన్నారు.నిజంగా బిజెపి చెబుతున్నట్టుగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యాలకు నిజాం తలవంచితే నిజాం ను అరెస్ట్ చేసి యుద్ధ ఖైదీగా చూడవలసిన నెహ్రూ ప్రభుత్వం నిజామును ఎందుకు రాజ్ ప్రముఖ గా నియమించిందని 1951 వరకు నిజాం కు నెలకు లక్ష రూపాయలు వేతనం ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు కంచుకోటగా తెలంగాణ ప్రాంతం మారుతుందని భయపడ్డ నెహ్రూ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయడం కోసమే నిజాం రజాకారుల సైన్యం తో కలిసి గ్రామాలపై దాడి చేసి ప్రజల ప్రాణాలు తీశారని అన్నారు. సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చెప్తున్న బిజెపి మతోన్మాదులు రజాకార్ల సైన్యానికి ఖాసిం రిజ్వీ సైన్యాధిపతి అయితే ఉప సైన్యాధిపతి విసునూరు రామచంద్రారెడ్డి తెలంగాణలోని ప్రతి పల్లె పల్లెకు రామ చంద్ర రెడ్డి దాష్టికాలు ఇంకా గుర్తున్నాయని, షోయబుల్లా ఖాన్, షేక్ బందగి లాంటి ఎందరో మంది ముస్లింలు సైతం సాయిధ పోరాటంలో అమరులైనారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం రెండు మతాల మధ్య జరిగిన పోరాటమని చరిత్రకు వక్ర భాష్యం చెప్పే కుటిల నీతిని బిజెపి నాయకులు ఇప్పటికైనా మానుకోకపోతే తెలంగాణ పల్లె ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం తప్పదన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్గ వెంకట రెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి. బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు కోనేటి నాగమణి, సుంకరి సంపత్,ఇ.రమేష్, నాయకులు గజ్జల శ్రీకాంత్ పాల్గొన్నారు.